# “ఓ ప్రజలారా ! నిశ్చయంగా అల్లాహ్ పరిశుద్ధుడు మరియు పరిశుద్ధమైన వాటిని తప్ప మరి దేనినీ అంగీకరించడు . ప్రవక్తలకు ఆదేశించిన దానినే అల్లాహ్ విశ్వాసులకూ ఆదేశించినాడు

అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు ) ఉల్లేఖన : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు : "నిశ్చయంగా , అల్లాహ్ పరమ పరిశుద్ధుడు , మరియు పరిశుద్ధమైన దానిని తప్ప మరేమీ అంగీకరించడు . మరియు అల్లాహ్ విశ్వాసులకు , ప్రవక్తలకు ఆజ్ఞాపించిన దానినే మీకూ ఆజ్ఞాపించాడు ."; అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : {ఓ ప్రవక్తలారా ! పరిశుద్ధమైన వాటిని భుజించండి మరియు మంచి పనులు చేయండి .} (అల్-ముమినూన్: 51); మరియు అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : {ఓ విశ్వాసులారా ! మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమైన వాటి నుండే భుజించండి .} (అల్-బఖరహ్: 172); ఆ తర్వాత ప్రవక్త ఒక వ్యక్తి గురించి ప్రస్తావించారు : అతను సుదీర్ఘ ప్రయాణం చేయడం వలన అతని వెంట్రుకలు చిందరవందరగా, దుమ్ము పట్టి ఉన్నాయి . అతను తన చేతులను ఆకాశం వైపు చాచి: 'ఓ నా ప్రభూ! ఓ నా ప్రభూ!' అని వేడుకుంటున్నాడు . అయితే, అతని ఆహారం నిషేధించబడినది (హరామ్), అతని పానీయం నిషేధించబడినది , అతని దుస్తులు నిషేధించబడినవి , మరియు అతను నిషేధించబడిన వాటితోనే పోషించబడ్డాడు . అలాంటి వ్యక్తి దుఆ (ప్రార్థన ) ఎలా స్వీకరించబడుతుంది ?"
[ప్రామాణికమైన హదీథు ] [ముస్లిం నమోదు చేసినారు :]

ఈ హదీథులో దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం ) ఇలా తెలియజేస్తున్నారు : నిశ్చయంగా అల్లాహ్ పరిశుద్ధుడు , మరియు పరమ పవిత్రుడు, కొరతలు, లోపాలు మరియు దోషాలు లేనివాడు మరియు పరిపూర్ణతలతో కూడిన సంపూర్ణ గుణగణాలు , లక్షణాలు కలిగిన వాడు . ఆయన మంచిని మరియు పరిశుద్ధమైన వాటిని , మరియు కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే ఆచరించిన వాటిని మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శకానికి అనుగుణంగా ఉన్న వాటిని తప్ప మరి దేనినీ అంగీకరించడు – అవి ఆచరణలైనా, పలుకులైనా లేదా నమ్మకాలైనా . వీటి ద్వారా తప్ప ఎవరూ అల్లాహ్ సామీప్యానికి చేరుకోవాలని కోరుకోరాదు . విశ్వాసి తన ఆచరణలను ఉత్తమమైనవిగా మార్చుకోవడానికి ఉన్న మార్గాలలో ఉత్తమమైనది ఏమిటంటే అతడు తినే ఆహారం పరిశుద్ధమైనదై ఉండడం , అంటే హలాల్ సంపాదన ద్వారా సంపాదించినది మాత్రమే తినడం . అది అతడి ఆచరణలను పరిశుద్ధ పరుస్తుంది . ఆ విధంగా అతడి ఆచరణలు పరిశుద్ధమవుతాయి. కనుక, అల్లాహ్ తాను ప్రవక్తలకు , సందేశహరులకు ఏదైతే ఆదేశించినాడో , దానినే విశ్వాసుల కొరకు కూడా ఆదేశించినాడు : ధర్మసమ్మతమైన దానిని (హలాల్) మాత్రమే తినండి మరియు మంచి పనులు చేయండి’ అని. అల్లాహ్ ప్రకటన , { يَا أَيُّهَا الرُّسُلُ كُلُوا مِنَ الطَّيِّبَاتِ وَاعْمَلُوا صَالِحًا ۖ إِنِّي بِمَا تَعْمَلُونَ عَلِيمٌ } [ఓ సందేశహరులారా! పరిశుద్ధమైన వాటినే తినండి మరియు సత్కార్యాలు చేయండి . 17 నిశ్చయంగా , మీరు చేసేదంతా నాకు బాగా తెలుసు . సూరహ్ అల్ ము’మినూన్ 23:51]; మరియు అల్లాహ్ ప్రకటన : { يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُلُوا مِن طَيِّبَاتِ مَا رَزَقْنَاكُمْ} [ఓ విశ్వాసులారా ! మీరు నిజంగానే కేవలం ఆయన (అల్లాహ్ )నే ఆరాధించేవారు అయితే ; మేము మీకు జీవనోపాధిగా ఇచ్చిన పరిశుద్ధ (ధర్మసమ్మత )మైన వాటినే తినండి , సూరహ్ అల్ బఖరహ్ 2:172] ఇంకా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం ) హరాం (ధర్మ విరుద్ధమైనది ) తినరాదని హెచ్చరించినారు . అది ఆచరణలను నాశనం చేస్తుంది . అది ఆచరణలు (అల్లాహ్ వద్ద ) స్వీకరించబడడాన్ని నిరోధిస్తుంది ; ఆ బాటసారి ఆమోదయోగ్యమైన స్పష్టమైన

మార్గాలను ఉపయోగించినప్పటికీ అతని ఆచరణలు ఆమోదయోగ్యం కావు: ఉదాహరణకు: మొదటిది: (అల్లాహ్’కు) విధేయతను చూపే వాటిని ఆచరించుటకు అతడు ఎంత దూరం ప్రయాణించినా, అంటే హజ్ చేయడం, జిహాద్ లో పాల్గొనడం, అలాగే బంధుత్వాలను గౌరవించడం, వాటిని నిభాయించడం మొదలైనవి చేసినా, చేస్తూ ఉన్నా. రెండవది: తల వెంట్రుకలను దువ్వుకోకపోవడం వల్ల చిందరవందరగా ఉన్న వెంట్రుకలు, దుమ్ము కారణంగా రంగు మారిన చర్మం మరియు అతని ఒంటిపై బట్టలు కూడా రంగు మారి, అతను నిస్సహాయంగా దీనస్థితిలో ఉన్నాడు. మూడవది: అతడు తన రెండు చేతులను ఆకాశం వైపునకు ఎత్తి దుఆ చేయడం. నాల్గవది: అల్లాహ్’ను ఆయన పేర్ల ద్వారా పట్టుదలతో వేడుకొనడం: “ఓ నా ప్రభూ! ఓ నా ప్రభూ!” అంటూ. ఈ విధంగా ప్రార్థనలకు జవాబు లభించటానికి ఆవశ్యకమైన అన్ని మార్గాలు ఉన్నప్పటికీ, అతడికి ఏ సమాధానమూ లభించ లేదు; ఎందుకంటే అతని ఆహారం, పానీయం మరియు బట్టలు హరాం (అక్రమమైనవి), మరియు అతడు హరాం (ధర్మ విరుద్ధమైన, అక్రమమైన వాటి) ద్వారా పోషించబడ్డాడు. ఈ హదీథులో వర్ణించబడినటువంటి వ్యక్తి విన్నపానికి, అతని వేడుకోలుకు సమాధానం లభించడం దాదాపుగా అసంభవం; దానికి ఎలా సమాధానం లభిస్తుంది?

http://www.sunnah.global/hadeeth/te/show/66518